teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 364 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 28 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి "త్రిమెన్" కమిటీ

డెప్యూటీ సీఎం భట్టితో కమిటీ భేటీ

ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ సమావేశం : భట్టి



02



# తెలంగాణాలో భారీ వర్షాల బీభత్సం

## తెలంగాణకు మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు

దక్షిణ తెలంగాణలో విస్తరించిన నైరుతి రుతుపవనాలు

బంగాళాఖాతంలో ఆగని ఉత్తర ఉపరితల ఆవర్తనం

మూడు రోజులగా మేఘావృతమైన వాతావరణం

మధ్యాహ్నం ఎండలు.. సాయంత్రం ఈదురుగాలులు



02

రాష్ట్రంలో గత రెండు మూడు రోజుల నుంచి వాతావరణం మేఘావృతమై ఉంటుంది. ఈ క్రమంలో పలు జిల్లాల్లో మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. సాయంత్రం కాగానే ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి.

### రాజకీయ శక్తిగా ఎదిగేందుకు

# కవిత ప్రయత్నం

## బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు

దొంగ ఎవరో, దొర ఎవరో తెలిసిందంటూ..

ఓ రేంజ్‌లో ఆరోపణలు గుప్పిస్తున్న విపక్షాలు

కవిత లేఖపై ఎంపీ రఘునందర్ రావు సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారం రాజకీయ రచ్చకు దారి తీస్తోంది. ఆమె రాసిన లేఖతో బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు స్పష్టంగా బయటపడ్డాయని మిగతా 2 లో




## పరీక్షలు నిర్వహించకుండానే రిపోర్టును ఎలా ఇస్తారు..?

మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కీలక పరిణామం

ఎల్ అండ్ టీకి నేషనల్ డమ్ సేఫ్టీ అథారిటీకి సంచలన లేఖ

నివేదికను పూర్తిగా తిరస్కరిస్తున్నామని స్పష్టం

జయశంకర్ భూపాలపల్లి, మే 27 (తీన్మార్ న్యూస్): మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు బ్యారేజీని నిర్మించిన నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ తాజాగా నేషనల్ డమ్ సేఫ్టీ అథారిటీకి సంచలన లేఖ మిగతా 2 లో

### హెచ్సీఏ అక్రమాలపై

## సంచలన విషయాలు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ విచారణ పూర్తి

ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపిన విజిలెన్స్

టికెట్ల కోసం ఇబ్బందులకు గురి

ఫ్రాంచేజ్ పై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు నిర్ధారణ






## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

జిల్లా కార్యాలయాలు మొదలు మండలాల వరకు జాతీయ జెండా ఎగరవేయాలి

పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలి


02

### తెలుగు ప్రజలకు

## కర్ణాటక ప్రభుత్వం అనూహ్య షాక్

ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించి రూల్

వివరాలు ఇవ్వడంలో విఫలమైతే రిజిస్ట్రేషన్ నిలిపివేత




తెలంగాణ బ్యూరో, మే 27 (తీన్మార్ న్యూస్ : కర్ణాటకలో స్థిరపడాలనుకునే తెలుగు ప్రజలకు అక్కడి ప్రభుత్వం అనూహ్య షాకిచ్చింది. కర్ణాటక స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ కొత్త నిబంధనను మిగతా 2 లో




## పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

రాష్ట్రవ్యాప్తంగా 150 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు

జూన్ 3 నుంచి జూన్ 13 వరకు ఈ పరీక్షలు

42,832 మంది హాజరవనున్న విద్యార్థులు

హాల్‌టికెట్ లేకుండా పరీక్షకు హాజరు కానివ్వబోమని స్పష్టం

తెలంగాణ బ్యూరో, మే 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం అయ్యాయి. జూన్ 3 నుంచి జూన్ 13 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు 42,832 మంది విద్యార్థులు హాజరవనున్నారు. సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 150 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 గంటల మిగతా 2 లో

## ఉపాధి అవకాశాల కల్పనకు రాజీవ్ యువ వికాసం

జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం

రూ.లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్

ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం రాష్ట్ర మంత్రి సీతక్క వెల్లడి




02




## తెలంగాణకు కేంద్రం శుభవార్త

02

సికింద్రాబాద్‌లో రైల్వే భద్రత కోసం పరిశోధన సంస్థ ఏర్పాటు

ఏర్పాటు చేయడానికి రూ.265 కోట్లు మంజూరు

## సింగరేణి ఏరియా జాగృతి శ్రేణులతో ఎమ్మెల్సీ కవిత భేటీ

ఈ సందర్భంగా సింగరేణి జాగృతి కమిటీని ఏర్పాటు

11 ఏరియాలకు కో-ఆర్డినేటర్ల నియమించిన ఎమ్మెల్సీ కవిత

కవిత లేఖ దుమారం నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠ

ఏనిర్ణయం తీసుకొంటారానేది.. సర్వత్రా ఆసక్తి






02

## 71వ మహాగణపతి ఏర్పాటులో ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ

జూన్ 6న ప్రారంభంకానున్న ఖైరతాబాద్ గణేష్ తయారీ పనులు

నిర్జల ఏకాదశి రోజు కర్ర పూజతో ప్రారంభం

3 నెలల ముందే పనులు మొదలు

## వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలి

అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు

పచ్చదనాన్ని మరింత విస్తరింపజేసే లక్ష్యంతో కార్యక్రమం



02

# తెలంగాణలో భారీ వర్షాల బీభత్సం



తెలంగాణ బ్యూరో, మే 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో గత రెండు మూడు రోజుల నుంచి వాతావరణం మేఘావృతమై ఉంటుంది. ఈ క్రమంలో పలు జిల్లాల్లో మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. సాయంత్రం కాగానే ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దక్షిణ తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. దీని ప్రభావంతో ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణకు మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ క్రమంలో నేడు, రేపు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నేడు తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆదిలాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, మెదక్, సంగారెడ్డి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. ఈ క్రమంలో రాగల మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రానికి భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## తెలుగు ప్రజలకు "కర్ణాటక ప్రభుత్వం" అనూహ్య షాక్




మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చింది. ఇకపై రూ.30 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించి, సబ్ రిజిస్ట్రార్లు తప్పనిసరిగా స్పెసిఫైడ్ ట్రాన్సాక్షన్ స్టేట్‌మెంట్ తీసుకోవాలని రూల్ తెచ్చింది. ఈ స్టేట్‌మెంట్‌లో పాన్, ఆధార్, చిరునామా, ఫోన్ నంబర్, ఈమెయిల్, చెల్లింపు విధానం వంటి వివరాలు తప్పనిసరిగా ఉండాలి. ఈ వివరాలు అందించడంలో విఫలమైతే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను నిలిపివేస్తారు. అయితే ఇది కర్ణాటకలో స్థిరపడాలనుకునే తెలుగు ప్రజలకు ముఖ్యమైన అంశంగా మారింది. ఆదాయపు పన్ను శాఖ అధికారుల నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో కర్ణాటక స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో చాలామంది సబ్ రిజిస్ట్రార్‌లు ఈ వివరాలను అందించడంలో అలసత్వం వహించారు. తాజాగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ వివరాలతో పాటు ఇతర లావాదేవీల సమాచారాన్ని సమర్పించని పక్షంలో రిజిస్టర్ చేసిన డాక్యుమెంట్‌లు సంబంధిత వ్యక్తులకు అందించరు. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆర్థిక లావాదేవీల్లో మరింత పారదర్శకతను తీసుకువచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): జూన్ 2వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని ఆ పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అన్ని జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగరేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని చెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని కోరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదన చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్‌కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని కేటీఆర్ స్పష్టం చేశారు.

## సింగరేణి ఏరియా జాగృతి శ్రేణులతో ఎమ్మెల్సీ కవిత భేటీ

హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత లేఖ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనే ఉత్కంఠ నెలకొన్న వేళ మంగళవారం ఉదయం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో సింగరేణి ఏరియా జాగృతి శ్రేణులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి జాగృతి కమిటీని ఏర్పాటు చేశారు. 11 ఏరియాలకు కో-ఆర్డినేటర్లను ఎమ్మెల్సీ కవిత నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేశామని ప్రకటించారు. సింగరేణి ప్రాంతంలో జాగృతి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని, అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో అంతం చేయాలని చూస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీ కోసం పని చేస్తున్నారని, అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదని విమర్శించారు.



## పరీక్షలు నిర్వహించకుండానే రిపోర్టును ఎలా ఇస్తారు..?

మొదటి పేజీ తరువాయి




రాసింది. అయితే, ఆ లేఖలో మేడిగడ్డ నివేదికను తాము పూర్తిగా తిరస్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండానే బ్యారేజీపై రిపోర్టును ఎలా ఇస్తారంటూ ప్రశ్నించారు. ఇచ్చిన నివేదికలోని ఎగ్జిక్యూటివ్ సమ్మరీ ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యం చెందిందనే విషయాన్ని తెలుసుకోవాలంటే తగిన సాంకేతిక పరీక్షలు చేయాల్సి ఉంటుదన్నారు. కానీ, గుడ్డిగా ఎలాంటి పరీక్షలను నిర్వహించకుండానే బ్యారేజ్ పరిస్థితిని తెలుసుకోలేరని స్పష్టం చేశారు. గ్రౌటింగ్ కారణంగా పరీక్షలు చేయలేదంటూ ఎన్డీఎస్ఏ రిపోర్టులో పలుచోట్ల తెలిపిందని, అలాంటప్పుడు బ్యారేజీ ఫెయిల్ అంటూ రిపోర్టు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రిపోర్టులోని పేజీ నెం.283లో క్వాలిటీ కంట్రోల్ విషయానికి సంబంధించి రిపోర్టును ఎల్ అండ్ టీ సమర్పించిందని పేర్కొంటూనే పలుచోట్ల క్వాలిటీ కంట్రోల్ పాటించలేదని ప్రస్తావించారని అనడం అసంబద్ధమని అన్నారు. బ్యారేజీ పునరుద్ధరణ గురించి ఇది వరకే ఒకసారి ఎన్డీఎస్ఏతో పాటు రాష్ట్ర నీటి పారుదుల శాఖకు లేఖలు రాశామని ఎలాంటి సాంకేతిక పరీక్షలు చేపట్టకుండా బ్యారేజీలో వైఫల్యం ఉందని రిపోర్టు ఇవ్వడం సమంజసం కాదని ఎల్ అండ్ టీ సంస్థ రాసిన లేఖలో ప్రస్తావించింది. కాగా, ఇటీవలే మేడిగడ్డ బ్యారేజీ పై నేషనల్ డమ్ సేఫ్టీ అథారిటీ కీలక రిపోర్టును తెలంగాణ ప్రభుత్వానికి అందజేసింది. అయితే, డీపీఆర్‌లో పేర్కొన్న ప్రాంతాలను పక్కన పెట్టి మరో చోట మేడిగడ్డ, సుందిల్ల బ్యారేజీలను నిర్మించారని అందులో పేర్కొన్నారు. కొత్త ప్రాంతాల్లో బ్యారేజీలు కట్టే ముందు కనీసం జియోలజికల్, జియో టెక్నికల్ టీమ్స్‌తో అక్కడ ఎలాంటి భూ పరీక్షలు నిర్వహించలేదని నివేదికలో వెల్లడించారు. కానీ, నిబంధనలకు విరుద్ధంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా నిర్ణయం తీసుకుందని అందుకే మేడిగడ్డ బ్యారేజీలో సాంకేతిక సమస్యలతో పాటు డ్యామేజ్ జరిగిందని పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు కుంగగా దానిని పూర్తిగా తొలగించాలని ఎన్డీఎస్ఏ తన నివేదికలో సిఫారసు చేసింది. అదేవిధంగా అన్నారం బ్యారేజీ ని డీపీఆర్‌లో పేర్కొన్న ప్రాంతంలో కాకుండా 2.2 కిలో మీటర్ల కిందకు నిర్మించారని తెలిపారు. నది ప్రవాహం అధికంగా ఉండటంతో అక్కడి నుంచి బ్యారేజీని మరోచోటికి షిఫ్ట్ చేశారని ప్రస్తావించారు. ఫలితంగా బ్యారేజీలో నీటి నిలువ సామార్థ్యం 11.81 టీఎంసీల నుంచి 13.56 టీఎంసీలకు పెరిగిందని తెలిపారు. అదేవిధంగా సుందిళ్ల బ్యారేజీని కూడా 5.40 కిలో మీటర్ల కింద నిర్మించారని దీంతో బ్యారేజీ పొడవు ఒక మీటర్ తగ్గిందని తెలిపారు. నీటి నిలువ సామార్థ్యం 3.27 టీఎంసీలకు పెరిగింది. డీపీఆర్‌లో ప్రకారం కాకుండా మరో చోట నిర్మాణాలు చేపట్టడం వల్లే ఆ రెండు బ్యారేజీల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని ఎన్డీఎస్ఏ రిపోర్టు ఇచ్చింది.

## తెలంగాణకు కేంద్రం శుభవార్త

తెలంగాణ బ్యూరో, మే 27 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఒక శుభవార్తను తెలిపింది. సికింద్రాబాద్‌లో రైల్వే భద్రత కోసం కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అనే పరిశోధన సంస్థను ఏర్పాటు చేయడానికి రూ.265 కోట్లు మంజూరు చేసింది. ఈ సెంటర్ ఇండియన్ రైల్వేలో రైళ్ల భద్రతను మెరుగుపరిచేందుకు "కవచ్" అనే స్వదేశీ టెక్నాలజీని అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది. కవచ్ అంటే ఒక ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్. ఇది రైళ్లు ఢీకొనకుండా, సిగ్నల్‌లను దాటకుండా, డ్రైవర్ పొరపాటు చేసినా ఆటోమేటిక్‌గా బ్రేక్‌లు వేసేలా చేస్తుంది. ఈ సెంటర్ ఇప్పటికే సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ లో పని మొదలు పెట్టింది. ఇది రైల్వే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, కవచ్ టెక్నాలజీని మరింత మెరుగుపరచడం,

ప్రపంచ స్థాయి రైల్వే భద్రతా సాంకేతికతను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, ఈ సెంటర్‌లో కొత్త బ్రేకింగ్ సిస్టమ్‌లు, లోకో-టు-లోకో కమ్యూనికేషన్ వంటి టెక్నాలజీలను రూపొందిస్తారు. హైదరాబాద్‌లోని కొన్ని కాలేజీలతో కలిసి ఈ టెక్నాలజీపై ఇంజనీరింగ్ విద్యార్థులకు కోర్సులు కూడా అందిస్తారు. ఈ సెంటర్ ద్వారా తెలంగాణ రైల్వే భద్రతలో దేశంలోనే ముందుంటుందని, ప్రపంచ స్థాయి టెక్నాలజీని అందించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలి



హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్నది. ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీ కే శ్రీదేవి, ప్రియాంక వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అటవీ, ఇతర శాఖ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుండి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్న లక్ష్యంతో అధికారులు సిద్ధం చేసిన పీపీటీనీ మంత్రి సురేఖ వీక్షించారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్య వంటి మహనీయుల కుటుంబీకులను సన్మానం చేయాలని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.

## కవిత రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి

దొంగ ఎవరో, దొర ఎవరో తెలిసిందంటూ విపక్షాలు ఓ రేంజ్‌లో ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలోనే కవిత లేఖపై బీజేపీ ఎంపీ రఘునందర్ రావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన చేయడం లేదని తెలిపారు. తనకు తానుగా ఓ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ప్రయత్నం చేస్తుందని కామెంట్ చేశారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉంటే తండ్రీకూతుళ్లు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడుకొవచ్చుని, అందుకు మధ్యవర్తులు అవసరం ఏంటని ప్రశ్నించారు. గెలిచినప్పుడు కేసీఆర్ అందరికీ దేవుడయ్యాడని ఒక్క ఓటమి ఎదురవ్వగానే అదే కేసీఆర్ దయ్యమైండా అని సైటర్లు వేశారు. జూన్ 2న ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్‌ను విబేధించి పార్టీ నుంచి వైదొలిగి కొత్త పార్టీ పెట్టబోతోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకు తండ్రి కేసీఆర్ కూడా పూర్తిగా సహకరిస్తారని అన్నారు. వైఎస్ షర్మిల తరహాలోనే అన్న జగన్‌కు మద్దతుగా మొదట్లో పాదయాత్ర చేసిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కవిత కూడా పాదయాత్ర చేయబోతోందని అది బీఆర్ఎస్ పార్టీని ఇబ్బందులపాలు చేయనుందని ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు.

## హెచ్సీఏ అక్రమాలపై సంచలన విషయాలు

హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): హెచ్సీఏ అక్రమాలపై సంచలన విషయాలు బయటపడ్డాయి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయింది. ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపింది. ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో విచారణ జరిగింది. హెచ్‌సీఏ సెక్రటరీ ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచేజ్ పై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు నిర్ధారణ అయింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు తేలింది. ఇప్పటికే పది శాతం టికెట్లను ఎస్ఆర్‌హెచ్ ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు కావాలని యాజమాన్యంపై సెక్రటరీ ఒత్తిడి తెచ్చినట్లు ఎస్ఆర్‌హెచ్ తెలిపింది. ఫ్రీగా 10% టికెట్లు ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ యజమాన్యం తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఒప్పుకుంది.. తనకు వ్యక్తిగతంగా 10% టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్లు విచారణలో తేలింది. ఎస్ఆర్‌హెచ్ టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఇబ్బందుల గురిచేశారు జగన్. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు వేశారు. ఎస్ఆర్‌హెచ్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయింది. కాగా హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ ఆదేశించింది.

## ఉపాధి అవకాశాల కల్పనకు రాజీవ్ యువ వికాసం

హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను మా ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని, ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని మంత్రి సీతక్క చెప్పారు. ఇందులో భాగంగా రూ.లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఓ వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగుల పాలిట రాజీవ్ యువ వికాసం ఓ వరంలా నిలుస్తోంది నిరుద్యోగులంతా ఈ స్కీమ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాసం బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో వెలుగులు నింపనుందని చెప్పారు.

## పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్ bse.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోర్డ్ తెలిపింది. హాల్‌టికెట్ లేకుండా పరీక్షకు హాజరు కానివ్వబోమని స్పష్టం చేసింది. విద్యార్థులు ఉదయం 9:00 గంటలకవి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించింది. మార్చి 2025లో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఈ పరీక్షలు నిర్వహిస్తుండగా ఇప్పటికే ఫీజు చెల్లింపు గడువు ముగిసింది. ఆలస్య రుసుముతో మే 16 నాటికే పరీక్ష ఫీజు చెల్లింపు పూర్తయ్యింది. ఇక ఈ పరీక్ష ఫలితాలు జులై 2025లో విడుదలయ్యే అవకాశం ఉంది.

## 71వ మహాగణపతి ఏర్పాటులో ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ



హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): ఖైరతాబాద్ మహా గణపతి నవరాత్రోత్సవాలు అంటేనే స్పెషల్. అత్యంత ఎత్తైన, విశిష్ట లంబోదరుడు అక్కడ ప్రతి ఏటా కొలువుదీరుతాడు. అయితే, ఆ మహా గణపతిని ప్రతిష్టించేందుకు కనీసం 3 నెలల ముందే పనులు మొదలు పెడతారు. ఈ నేపథ్యంలోనే 2025 సంవత్సరానికి గాను గణేష్ తయారీ పనులు జూన్ 6న నిర్జల ఏకాదశి రోజు కర్ర పూజతో ప్రారంభంకానున్నాయి. ఖైరతాబాద్‌లో వరుసగా 71వ సంవత్సరం మహా గణపతిని ప్రతిష్టించబోతున్నట్లుగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఖైరతాబాద్ సభ్యులు తెలిపారు. ఖైరతాబాద్‌లో మహా గణపతిని 1954లో తొలిసారిగా ప్రతిష్ఠించారు. గతేడాది 70 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో ఏకంగా 70 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్టించారు. అయితే, ఈ సంవత్సరం గణేషుడు ఎన్ని అడుగులు దర్శనమిస్తాడోనని నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి "త్రిమెన్" కమిటీ

హైదరాబాద్, మే 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో త్రిమెన్ కమిటీ అధికారుల సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎంకు వారు వివరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు త్రిమెన్ కమిటీ అధికారులు వివరించారు. అయితే, ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ భేటీలో వివరించాలని అధికారుల కమిటీకి డిప్యూటీ సీఎం సూచనలు చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి,మే27(తీన్మార్ న్యూస్) : కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటివని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం ఎంపిడివో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

**బిసి పొలిటికల్ అధ్యక్షులు బి.మహేందర్ నాయుడు.**



దేవరకద్ర ప్రతినిధి,మే27(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతల పెట్టిన జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి మదనాపురం మండల అధ్యక్షుడు బి.మహేందర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని,

జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి,బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు,మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, రాష్ట్ర రైతు విభాగ%శీ% అధ్యక్షులు పాండురంగ, వనపర్తి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గూడుషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి, మల్లేష్ గౌడ్, పెద్దమందడి మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, మనపురం మండల కన్వీనర్ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ గ్రామ నాయకులు



దేవరకద్ర ప్రతినిధి,మే27(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపురం మండలాకి నూతన తహసీల్దార్ జెకె మోహన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి గ్రామ సమస్యలు వివరించిన తీర్మాలయాపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు సీనియర్ నాయకులు శేషన్న, గ్రామ అధ్యక్షులు శాంతన్న, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు దామోదర్ యాదవ్, కట్టెల అశోక్,జిల్లా ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అంశాలపై కలెక్టర్లతో సీఎం వీసీ ద్వారా కమీక్షా

**వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ప్రస్తుత వాతావరణ, పరిస్థితులు ఋతుపవనాలు, వర్షకాలం పంటల సాగు, ప్రణాళిక తదితర అంశాలపై హైద్రాబాద్లోనీ కమాండ్ కంట్రోల్, వివిధ ప్రాంతాల నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,లతో కలిసి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహింస్తున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు తొర్రూర్, మహబూబాబాద్ గణేష్, కృష్ణవేణి, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఈఈ ఇరిగేషన్ నరసింహ రావు, ఉద్యాన శాఖ అధికారి జి.మరియన్న, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పిడి హౌసింగ్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం చేయాలి

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

**పోలీస్టేషన్ల నందు రిసెప్షన్ పాత్ర కీలకం**

**వర్టికల్స్, డయల్ 100, బ్లూ కోర్ట్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, బీట్ సిస్టం వాటిపై ప్రత్యేక సమీక్ష.**



ఆత్మకూర్ మే 27 తీన్మార్ న్యూస్: - వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని జూరాల జెన్కో అతిథిగృహ సమావేశ భవనంలో మంగళవారం రోజు జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా పోలీ స్టేషన్లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అదికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యక్సిడెంట్ కేసులలో పోలీస్అదికారులు ఏలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి పోలీస్టేషన్లలో మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అదేవిధంగా పోలీస్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీసు అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలని, సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క అధికారి నీతినిజాయితీతో విధులను నిర్వర్తించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా విధినిర్వహణలో తనదైన పనితనాన్ని చూపించాలన్నారు. కేసుల నమోదులో నేరస్తులను త్వరగా అరెస్టు చేసి రిమాండ్కు పంపాలని సూచించారు. పోలీస్టేషన్ల నందు ప్రతిరోజు సిబ్బంది క్రమశిక్షణ మరియు సమయపాలన ను కలిగి ఉండేలా, ప్రతిరోజు రోల్ కాల్ ను నిర్వహించి పర్యవేక్షించాలన్నారు. పట్టణాల నందు బీట్ సిస్టం మరింత పట్టిష్టంగా నిర్వహిస్తూ ఎలాంటి దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. పోలీ స్టేషన్లో గ్రామాలకు కేటాయించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. బ్లూ కోర్ట్, డైల్ 100, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విధులను ప్రతిరోజు ప్రతివారం పర్యవేక్షిస్తూ క్రమబద్ధీకరించాలని సూచించారు. హైవేల నందు భారీ వాహనాలు పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేశారా పర్యవేక్షించాలన్నారు. డాబాలలో ఎలాంటి మద్యం సేవించడం మద్యం అమ్మకాలు జరగకుండా ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రానున్న రోజుల్లో మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఒకవేళ నడిపిన ఎడల వారి తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పట్టణాలలో గ్రామాలలో ఓపెన్ డ్రింకింగ్ నిర్వహించకుండా సాయంత్రం నుండి రాత్రి సమయాలలో తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ నెలలో జిల్లావ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలు మరియు పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని తెలుసుకొని పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, కొత్తకోట సిఐ, రాంబాబు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్ బి, ఐ టి కోర్ సిబ్బంది, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి జూలై 26 వరకు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి**

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి**



ములుగు జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ బి కిషోర్, మాదకద్రవ్య ఎస్ ఐ సురేష్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సూపరింటెండెంట్ AHC హాస్పిటల్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్, జిల్లా మైనారిటీ వాల్ఫేర్ ఆఫీసర్, జిల్లా నిషేధం ఎక్సైజ్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియపై సమీక్ష**



హనుమకొండ జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ ప్రక్రియ పురోగతి పై పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూసేకరణ మొదటి దశ లో గుర్తించిన రైతులకు జూన్ 30నాటికి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల్లో రైల్వే శాఖకు అందించాల్సిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. భూసేకరణ అయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు విజయ లక్ష్మీ, జ్యోతివరలక్ష్మి దేవి, జగన్ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్కూల్స్ పున: ప్రారంభానికి వసతులు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ హాస్టల్లలో మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై ఆర్సిఓలు ప్రిన్సిపాల్స్ తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్ గార్లతో కలిసి సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్ మరియు రెసిడెడియల్ స్కూల్స్ ప్రారంభోత్సవానికి ముందుగానే హాస్టల్స్ స్కూల్స్ కొత్తధనం సంతరించేలా మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్సిఓలను ఆదేశించారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు సురక్షితంగా, ఆరోగ్యంగా, గౌరవప్రదంగా జీవించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభోత్సవానికి ముందే యూనిఫాం స్టిచ్చింగ్ అయి పంపిణీకి సిద్ధంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, త్రాగుటకు స్వచ్ఛమైన నీరు, వాటర్ ట్యాంకుల బ్లీచింగ్ పౌడర్తో క్లోరినేషన్, మురుగు నీటి కాలువలు శుభ్రత, బాత్రూంలలో మౌలిక సదుపాయాలతో పాటు గీజర్ రీపేర్లు, ఎలక్ట్రికల్ వైరింగ్,లైట్లు తదితర ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికలతో పనులు పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. హాస్టల్ లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని అందులో ముఖ్యంగా మునగ, పొనగంటి, కరివేప తదితర మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు చేయాలని అన్నారు. సమయానుసారంగా హాస్టళ్లను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల నుండి నేరుగా అభిప్రాయాలు తీసుకుని అవసరాలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కి వచ్చే పిల్లలకు కొత్తదనాన్ని చూపించేలా నూతన ఒరవడి చూపాలి అందుకు ప్రిన్సిపాల్లు, టీచర్లు బాధ్యత తీసుకోని పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. హాస్టల్స్ లో కంప్లైంట్స్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని సూచిస్తూ, కంప్లైన్ బాక్సులే అవసరం లేకుండా మీ ఉపాధ్యాయ విధ్యుక్త ధర్మాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిని విదార్థులకు హెల్త్ కార్డులు ఇస్తూ నెలకు ఒక్కసారి హెల్త్ చెకప్ చేస్తూ పిల్లల ఆరోగ్య పరిస్థితులను పేరెంట్ టీచర్స్ కమిటీ మీటింగ్ లో తల్లిదండ్రులకు తెలిపేవిందంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ ప్రిన్సిపాల్స్, ఆర్ సి ఓ లు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనను వేగవంతం చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**





జనగామ జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ ఆయా మండలాలు, పురపాలిక వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ వివరాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల క్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఈ పరిశీలనను మరింత వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, గ్రామంలో ఎక్కడా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పైప్ లైన్ లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరిచేయించాలని సూచించారు. ప్రతి రోజూ గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలన్నారు. కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించాలని వివరించారు. అలాగే పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అటువంటి ప్లాస్టిక్ వస్తువులను ప్రజల వద్ద నుంచి ప్రత్యేకంగా సేకరించి, ప్లాస్టిక్ వాడకం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ స్వరూప, ఎంపిడిఓ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతంగా నిర్వహిద్దాం




హనుమకొండ జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోనే కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై వి గణేష్ మాట్లాడుతూ జూన్ రెండో తేదీన నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. వేడుకల ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు : కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని పరమేశ్వర వితన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. గీసుగొండలో మండల కేంద్రంలోని రాశి సీడ్స్ కంపెనీ గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ స్టోరేజ్ పాయింట్ నుండి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు పంపిణీ ప్రక్రియ ను స్టాక్, రసీదులు, బిల్లులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకుపోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఇంకుడు గుంతల నిర్మాణం మరియు బయోచార్ ఎరువుల తయారీ పై రైతులకు అవగాహన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. గ్రామ, మండల మరియు జిల్లాస్థాయిలో 50,000 నుండి నాలుగు లక్షల రుణ సహాయం వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలు స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రానున్న రెండు రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి త్వరితగతిన అర్హుల జాబి తా రూపొందించాలన్నారు. ఇంకా ఎక్కడైతే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన మిగిలి ఉన్నాయో వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జల్ సంచాయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టామన్నారు. అదేవిధంగా ఇంకా ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న వర్షాకాలంలో ఒక్క చుక్క వర్షపు నీరు కూడా వృధాగా పోకుండా ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత చుట్టూ జూన్ నెలలో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలు చెట్టు గానుగ, మందారం వంటి మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రైతులకు బయోచార్ తయారీ మరియు ఉపయోగాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బయో చార్ తయారీ కోసం గుంత త్రవ్వి దానిలో చెక్క, ఆకులు వంటివి కాల్చడం ద్వారా మంచి నాణ్యమైన బొగ్గు భవిస్తుందని వాటిని ఆవు మూత్రం మరియు పేడలో రెండు నెలలపాటు ఉంచితే మంచి ఎరువు తయారవుతుందని దీని ద్వారా భూమి సారవంతం అవ్వడమే కాకుండా ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. మండల, పంచాయతీ అధికారులు తమ పరిధిలోని ఓపెన్ ప్లాట్లలో ఉన్న చెట్లు తొలగించి జామాయిల్ మొక్కలు నాటాలి అన్నారు దీని ద్వారా, మరుగు మరియు పారిశుద్ధ్య కార్మికుల శ్రమ తగ్గుతుందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉన్న పడిపోయిన చెట్లను ఉపయోగించి బయోచార్ పద్ధతి ద్వారా ఎరువులు తయారు చేస్తే రైతులు వారి వద్దకే వచ్చి నిర్ణీత రుసుం చెల్లించి ఎరువు ను కొనుగోలు చేస్తారని దీని ద్వారా అందరికీ ఉపయోగం చేకూరుతుందన్నారు.

## సరస్వతి నదీ పుష్కరాల నిర్వహణలో భాగస్వామ్యమైన అధికారులకు అభినందనలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి నదీ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించినందుకు భాగస్వాములైన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పాత్రికేయులకు, భక్తులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో నిబద్ధత, సమగ్ర ప్రణాళిక, అవిశ్రాంత కృషి వల్ల లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి వారందరి మన్ననలు పొందారని అన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మన జిల్లా పరిపాలనా సామర్థ్యాన్ని, ఐక్యతను నిరూపించుకున్నామని తెలిపారు. పుష్కరాల సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన పాత్రికేయులను అభినందించారు. లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారని తెలిపారు. ఇంతటి సమిష్టి బాధ్యతతో నిర్వహించిన ఈ పుష్కరాలు మన భవిష్యత్తు కార్యాచరణకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో సేవా ధృక్పదాన్ని కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

## జిల్లాలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం



భూపాలపల్లి, మే 27 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లాలోని వివిధ మండలాలలో మంగళవారం సాయంత్రం నుంచి వాన పడుతుంది. గాలి దుమారంతో పాటు సుమారు అరగంటసేపు భారీ వర్షం కురిసింది ఉరుములు మెరుపులతో కాటారం మహాదేవపూర్ పలిమల ముత్తారం మొలహర్రావు మండలంలో వాన దంచి కొడుతుంది ఈ వర్షాలకు రైతులు కోసిన పంట అమ్ముడుపోక చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం ఆదుకోవడం అని చెప్పేసి మొరపెట్టుకుంటున్నారు కొనుగోలు ధాన్యం కేంద్రాల్లో తడవకుండా ఉండేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు

## ఇల్లు కాలిన దళిత కుటుంబానికి అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



రేగొండ, మే 27 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మల్యాల రామకృష్ణ ఇల్లు మూడు రోజుల క్రితం కరెంట్ షాట్ సర్కిట్ తో ఇల్లు మరియు ఇంటిలోని సామాను మొత్తం కాలిపోవడం జరిగింది. వారి పరిస్థితిని తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికీ నిత్యవసర సరుకులు, మరియు 25 కిలోల రైస్ బ్యాగ్ అలాగే బట్టలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఆలాగే వారు ఇల్లు కట్టుకోవడానికి మరియు వారి పిల్లను చదివిపించడానికి కూడా మా ఫౌండేషన్ ద్వారా మీ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా కల్పించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 27 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు మరియు మందులు అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలి.అశ్వస్తకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలి. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు.ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు మరియు అజోళ్ల పెంపకం చేపట్టాలి. ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెలఫైర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్,డీసీ హెచ్ ఓ రవిబాబు, జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈ ఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మి మరియు జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకల్ కర్నేకే లియే అకల్ చాహియే

## పాక్ అసత్య ప్రచారాలపై ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మే 27:** పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అందజేసిన చిత్రపటం బహుమతిపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కువైట్‌లో భారతీయ ప్రవాసులతో జరిగిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో మాట్లాడిన ఓవైసీ, పాకిస్తాన్ చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని ఉద్దేశిస్తూ, నకల్ కర్నేకే లియే అకల్ చాహియే' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 2019లో చైనా సైన్యం నిర్వహించిన డ్రిల్‌కు చెందిన ఫోటోను ఇప్పుడు పాక్ సైన్యం 'ఆపరేషన్ బన్యాన్' విజయంగా చిత్రీకరించి ప్రధానికి బహుమతిగా ఇస్తున్నారంటే ఎంత దిగజారిపోయారో అర్థం అవుతుందని ఆయన మండిపడ్డారు. పాకిస్తాన్ చేస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలు నమ్మకం పెట్టకూడదని, అధికారిక భారత ప్రభుత్వ ప్రకటనలకే మద్దతు ఇవ్వాలంటూ ప్రవాస భారతీయులకు ఓవైసీ సూచించారు. భారత్ అంతర్జాతీయంగా శక్తిమంతమైన దేశంగా ఎదుగుతున్న వేళ, ఇలాంటి అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ప్రయత్నాలు ఎంత సిగ్గుచేటో అని విమర్శించారు. పాక్ తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు.

# ఏసీబీ పేరుతో బెదిరింపులు

## కఠిన చర్యలు తీసుకుంటామన్న డైరెక్టర్

**హైదరాబాద్, మే 27:** అవినీతి నిరోధకశాఖ అధికారులమని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డైరెక్టర్ విజయ్ కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ మోసగాళ్లు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారని తెలిసిందని ఏసీబీ డైరెక్టర్ తెలిపారు. ఇలాంటి మోసాలు తమ దృష్టికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఏసీబీ అధికారులు ఎవరూ కేసుల విషయంలో కానీ, ఇతర కారణాలతోనూ డబ్బులు డిమాండ్ చేయరని పేర్కొన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓ నకిలీ ఏసీబీ అధికారిపై కేసు నమోదైందని వెల్లడించారు. ఏసీబీ అధికారులుగా చెప్పుకొంటూ ఎవరైనా ఫోన్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే అప్రమత్తమై ఏసీబీ టోల్–ఫ్రీ నంబర్ 1064కు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డైరెక్టర్ హామీ ఇచ్చారు.



# తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

**న్యూఢిల్లీ, మే 27:** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ సుమలత తెలంగాణ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు, పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది.



# సింగరేణి జాగృతి ఆవిర్భావం

## కోఆర్డినేటర్లను నియమించిన కవిత

**హైదరాబాద్, మే 27:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ–బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు– పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.



# మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

## సీఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్

## బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

**హైదరాబాద్, మే 27:** మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని లక్ష్మణ్ తెలిపారు. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని..ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందన్నారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. మోదీ 11 ఏళ్ల పాలనపై మల్లిఖార్జున్ ఖర్గే విషం చిమ్మారని ఆరోపించారు. బీజేపీ, మోడీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు. ఇక, పేదరికం అనుభవించిన వ్యక్తి మోడీ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. మోడీని కులం పేరుతో రాహుల్ గాంధీ దూషించారు. ఇక, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు.

# సెప్టెంబర్ 15 వరకు ఐటీఆర్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, మే 27:** ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుపై ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు తుది గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐటీ– విభాగం కీలక ప్రకటన జారీ చేసింది. నిజానికి 2024–25 ఆదాయపు పన్ను దాఖలు చేసే తుది గడువు ఈ ఏడాది జులై 31తో ముగియనుంది. ఆ గడువును ఐటీ విభాగం తాజాగా సెప్టెంబర్ 15 వరకు పెంచింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం అయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు– ఐటీ– విభాగం తెలిపింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీ–ఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత సమయం పడుతుందని, ఈ క్రమంలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నట్టు– ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది.




# 20 కోట్ల అప్పు తీర్చలేక అవస్థలు

## వ్యక్తి సహా ఏడుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్య





**న్యూఢిల్లీ, మే 27:** హర్యానాలోని పంచకులలో ఏడు మంది విషం తాగి కారులో బలవన్మరణానికి పాల్పడిన విషయం కలకలం రేపింది. ప్రవీణ్ మిట్టల్ అనే వ్యక్తికి చెందిన కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. అయితే ఆ ఫ్యామిలీ సుమారు 20 కోట్ల అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ మిట్టల్‌తో పాటు ఆయన భార్య, తల్లిదండ్రులు, ముగ్గురు పిల్లలు కారులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూసైడ్ నోట్ రాసి వదిలినట్లు– గుర్తించారు. అంత్యక్రియలను సందీప్ అగర్వాల్ నిర్వహించాలని కోరుతూ ఆ నోట్‌లో తెలిపారు. అయిదు రోజుల క్రితం ఆ వ్యక్తితో ప్రవీణ్ మిట్టల్ ఫోన్‌లో మాట్లాడినట్లు– తేల్చారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రవీణ్ మిట్టల్ కొన్నేళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని బడ్డిలో చెత్త ఫ్యాక్టరీ పెట్టాడు. రుణం తీర్చని కారణంగా ఆ షాపును బ్యాంకు వాళ్లు కొన్నాళ్లకు సీజ్ చేశారు. తీవ్రమైన అప్పుల్లోకి వెళ్లిన మిట్టల్.. పంచకుల నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లాడు. ఆరేళ్ల పాటు కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇంటి నుంచి వెళ్లిపోయిన టైంలో మిట్టల్‌కు 20 కోట్ల అప్పు ఉన్నట్లు సందీప్ అగర్వాల్ చెప్పాడు. కొన్నాళ్లు పంజాబ్‌లోని ఖరార్‌కు మకాం మార్చాడు. ఆ తర్వాత హర్యానాలోని పింజోర్‌కు వెళ్లాడు. నెల క్రితమే అతను పంచకులకు మళ్లీ వచ్చినట్లు– తెలుస్తోంది. మిట్టల్ సొంత పట్టణం హిసార్‌లోని బర్వాలా. కొన్నాళ్ల నుంచి పంచకులలోని సాకేత్రి ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌గా చేస్తున్నాడు. అతని వద్ద ఉన్న రెండు ఫ్లాట్లు–, వాహనాలను ఇటీవల బ్యాంక్ సీజ్ చేసింది. డెహ్రాడూల్‌లో ఉంటున్న మిట్టల్ ఫ్యామిలీ.. సోమవారం భగేశ్వర్ ధామ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్లారు. ఆ ఈవెంట్‌కు హాజరై ఇంటికి వస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# 2న రాజీవ్ యువ వికాస్ మంజూరు పత్రాలు

## • నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం : మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 27:** తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం అన్నారు. అధికారిగా ఉన్నప్పుడు వాళ్లు అన్ని తెలుసుకోవాలని సూచించారు. ఏ కులం, ఏ రిజర్వేషన్ వస్తదో తెలియకపోవడం వారి



తప్పు.. రాజ్యంగాన్ని చదవాలని తెలిపింది. ఏ కులం వారికి ఏయే రిజర్వేషన్లు, ఏం హక్కులు ఉన్నాయే తెలుసుకోని వాటిని అమలు చేయాలని చెప్పుకొచ్చింది. ఇలాంటి సమస్య ఎక్కడెక్కడా ఉందో నా దృష్టికి తీసుకురండీ.. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెరట్ ద్వారా సర్టిఫికెట్ల సమస్య పరిష్కరించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకు లెటర్లు పంపిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. అయితే, నాయక్ పోడ్ వారికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యంగా పేదల పక్షాన ఈ ప్రభుత్వం నిలపడుతుంది.. పోడు భూముల సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి.. నెరవేరే విధంగా చూస్తాను అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేకంగా కొన్ని ఇళ్లు నాయక్ పోడ్లకు అందించేలా మంత్రితో మాట్లాడతాను అని పేర్కొన్నారు. అలాగే, జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రం వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీత క్క హామీ ఇచ్చారు. ఇక, ఆదివాసీల త్యాగాలు ఎక్కువ.. ఫలాలు తక్కువ అని మంత్రి సీతక్క తెలిపింది. గిరిజన ప్రాంతాలలో నీరు ఉన్నా.. కానీ, ఆదివాసీలకు ప్రయో జనం లేదు అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదివాసీల ఉన్నారు.. ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లేక నిధులు ఏర్పాటు– చేయలేక పోతున్నారు.. జాతి, కులగణన లేనప్పుడు ప్రత్యేక నిధులు కేటాయించడం సాధ్యం కాదని వెల్లడించింది. అందరి కులాల దేవుళ్లను గౌరవిద్దాం.. అంతిమంగా మన జాతికి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలను కాపాడుకుందాం.. జాతి గుర్తింపు ఉండాలంటే వేషధారణ ముఖ్యం అని సూచించింది. ములుగు లాంటి ప్రాంతాలలో కాకతీయుల కాలంలో భాష మారింది అని సీతక్క చెప్పారు.

# శిల్పారామంలో ఆఫ్రికన్ల సందడి

## ఆకట్టుకున్న తెలంగాణ కళా రూపాలు



**హైదరాబాద్, మే 27:** ఆఫ్రికన్ ప్రతినిధులను సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ప్రాంతాల్లోని 15 దేశాలకు చెందిన 30 మంది ఆఫ్రికన్ ప్రతినిధులు హైదరాబాద్ పర్యటనలో భాగంగా మంగళవారం శిల్పారామం ను సందర్శించారు. ఒగ్గుడోలు బృందంతో అధికారులు ఆఫ్రికన్ ప్రతినిధులు కు స్వాగతం పలికారు. అనంతరం శిల్పారామం లో తెలంగాణ కళా రూపాలను ఆఫ్రికన్ ప్రతినిధులకు ప్రదర్శించారు. కూచిపూడి, ఒగ్గుడోలు, పేరిణి నృత్యాల ను ఆసక్తిగా తిలకించారు. ప్రదర్శనలకు మైమరిచిపోయిన డెలిగేట్ లు కళాకారులతో కలిసి నృత్యం చేసారు.




# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?


విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు. ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

# నవయుగ వైతాళికుడు సురవరం

### గోల్కొండ పత్రికతో దురాగతాలపై పోరాటం

## నేడు సురవరం జయంతి

**హైదరాబాద్, మే 27:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగువర్సిటీకి పెట్టడం ద్వారా ఆ మహనీయుడిని గుర్తించుకున్న వారం అయ్యాం. గతంలో సీఎం కేసీఆర్ సహా మంత్రులు తెలుగువర్సిటీకి పేరు పెడ తామని ప్రకటించినా పదేళ్లుగా ఆ మహానుభావుడి గురించి చర్చించుకోలేదు. ఆయన పేరును యూనివర్సిటీకి పెడతామన్న వారు మళ్లీ మాట్లాడ లేదు. జయంతి సందర్భంగా దండలేసి చేతులు దులుపుకోవడంతోనే కాలం గడిచిపోయింది. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఆయన పేరును తెలుగువర్సిటీకి పెట్టి ఆయనకు నివాళి అర్పించిందనే చెప్పాలి. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న మహబూబ్‌నగర్ జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో జన్మించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ఒకరైన ప్రతాపరెడ్డి తెలుగు లిపిలో ఆవశ్యక సంస్కరణల గురించి విశేష పరిశోధన చేశారు. సాహిత్యం, చరిత్ర, సంస్కృతి మూర్తీభవించిన మహోన్నతుడు ప్రతాపరెడ్డి. తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ పత్రిక' స్థాపించి ఎనలేని సేవ చేశారు. ఆనాడు హైదరాబాదులో తెలుగు మాట్లాడే వారే అరుదు. అలాంటి రోజుల్లో ధైర్యంగా తెలుగు పత్రిక స్థాపించి దాని సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించి పత్రికను క్రమం తప్పకుండా వెలువరిస్తూ ఇతోధిక సేవ చేశారు. తన శక్తినంతా ధారపోసి గోల్కొండ పత్రికను నడిపి, తెలంగాణ వాసుల్ని జాగృతం చేసిన మహానుభావుడాయన. తెలంగాణలో కవులులేరు అనే అపప్రథ పోగొట్టడాని కి 354 మంది తెలంగాణ కవుల కవితలు, పద్యాలతో 'గోల్కొండ కవుల సంచిక'ను ఆయన వెలువరించారు. ఇది తెలుగు కవితా సంకలనాలలో మణిదీపంగా వెలుగొందు తోంది. తెలంగాణ కవులకు అది ఒక శంఖారావం అయింది. గ్రంథాలయోద్యమ రథసారథుల్లో ప్రతాపరెడ్డి ముఖ్యులు. ఎన్నో సారస్వత విద్యా సంస్థలను నిర్వహించారు. వాల్మీకి రామాయణాన్ని విపులంగా పరిశీలించి ప్రాచ్య, పాశ్చాత్య దృక్పథంతో ఎన్నో చారిత్రక సాంస్కృతిక అంశాలను వివరిస్తూ




'రామాయణ విశేషాలు' అన్న గ్రం థాన్ని రచించారు. అలాగే హిందువుల పండుగలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక సాంఘిక ప్రాముఖ్యం, ఆచార వ్యవహారాలు, పండుగలలోని పరమార్థం తెలుపుతూ రాసిన పుస్తకం 'హిందువుల పండుగలు' విశేషాదరణ పొందింది. సురవరం ప్రతాపరెడ్డి పేరు చెప్పగానే ప్రతి తెలుగువాడికీ గుర్తుకొచ్చే పుస్తకం 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'. ఇది ఆయన అంతిమ రచన. అత్యంత ప్రశస్తమైన రచన. వేయి సంవత్సరాల సాహిత్య సంపద ఆధారంగా తెలుగు ప్రజల చరిత్రను స్ఫూర్తిదాయకంగా ఆయన వివ రించారు. తెలంగాణకు, తెలుగుకు ఎంతో సేవ చేసిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కీర్తిశేషుడు అయ్యారు. ఆయన సేవలను స్మరించుకుంటున్నా నేటికీ గుర్తుంచుకునే కార్యక్రమం చేపట్టలేదు. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల తరవాత తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి స్మరించుకోవడం స్వాగతించాల్సిన విషయం. తెలుగసాహిత్య చరిత్రలో ఆయనదో పుట ఉంటుందనడంలో సందేహం లేదు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

**గాంధీనగర్, మే 27:** భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి



కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

## ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్

**న్యూఢిల్లీ, మే 27:** ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం



ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వుడు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ-స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

**ఖమ్మం, మే 27:** వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన ఆయన.. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గతవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మదన్ లాల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మదన్ లాల్ మరణంతో వైరా నియోజకవర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ- చేసి పరాజయం పొందారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జిగా ఉన్నారు.



# టాప్-2లోకి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

## సమష్టిగా రాణించిన బెంగళూరు బ్యాటర్లు.. జితేష్ కెప్టెన్ ఇన్నింగ్స్..

టాప్-2లోకి చేరాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు సమష్టిగా రాణించారు. ముఖ్యంగా కెప్టెన్ జితేష్ శర్మ (85 నాటౌట్) కళ్లు చెదిరే ఇన్నింగ్స్‌తో ఆర్సీబీని గెలిపించాడు. విరాట్ కోహ్లీ (54) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ విజయంతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. గురువారం జరగబోయే క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ రోజు లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడ్డాయి

టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ జితేశ్ శర్మ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో లఖ్‌నవూ మొదట బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (67) తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో హాఫ్ సెంచరీ చేశాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన పంత్ (61 బంతుల్లో 118 నాటౌట్) తన సత్తా ఏంటో చూపించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేసి 54 బంతుల్లోనే సెంచరీ చేశాడు. లఖ్‌నవూ భారీ స్కోరుకు బాటలు వేశాడు. దీంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 227 పరుగులు చేసింది.

లఖ్‌నవూ నిర్దేశించిన 228 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి అదిరిపోయే ఆరంభం లభించింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (30), విరాట్ కోహ్లీ (54) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించారు. కోహ్లీ మరోసారి హాఫ్ సెంచరీతో ఛేజింగ్‌కు సూపర్ స్టార్ట్ ఇచ్చాడు. వీరు అవుటైన తర్వాత వచ్చిన పటిదార్ (14), లివింగ్‌స్టన్ (0) ఆకట్టుకోలేకపోయారు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ జితేష్ శర్మ (33 బంతుల్లో 85 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. మయాంక్ అగర్వాల్ (41 నాటౌట్)తో కలిసి ఆరో వికెట్‌కు వందకు పైగా పరుగులు జోడించి ఆర్సీబీకి విజయం అందించాడు.






## స్వైటెక్, కార్లోస్ అల్కరాస్

# శుభారంభం

**ఫ్రెంచ్ :** ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇగా స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శుభారంభం చేశారు. వరుసగా నాలుగో టైటిల్‌పై కన్నేసిన స్వైటెక్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. సోమవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వైటెక్ 6-3, 6-3తో రెబెకా స్రాంకోవా(స్లోవేకియా)ను ఓడించింది. గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్వైటెక్.. 25 విన్నర్స్ కొట్టడంతో పాటు 17 అనవసర తప్పిదాలు చేసింది. ఒక ఏస్ మాత్రమే కొట్టిన స్వైటెక్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. రెండో సెట్‌లో ప్రత్యర్థి రెబెకా 3-1 ఆధిక్యంలోకి వెళ్ళింది. అయితే స్వైటెక్ వెంటనే పుంజుకొని వరుసగా 10 పాయింట్లు, ఆ తర్వాత ఐదు గేమ్‌లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వైటెక్‌కు వరుసగా ఇది 22వ విజయం. తదుపరి రౌండ్ లో స్వైటెక్ 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఎమ్మా రాడుకానుతో తలపడుతుంది. ఇతర మహిళల సింగిల్స్ ఫలితాల్లో పౌలా బడోసా (స్పెయిన్) 6-7 (1/7), 6-1, 6-4 తేడాతో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. ఎమ్మా రదుకాను (గ్రేట్ బ్రిటన్) 7-5, 4-6, 6-3 తేడాతో వాంగ్ జిన్యు (చైనా)పై, జెస్సికా బౌజాస్ మనీరో (స్పెయిన్) 6-0, 6-1 ఎమ్మా నావారో (అమెరికా)పై, బెర్నార్డా పెరా (అమెరికా) 6-4, 6-4 తేడాతో కరోలిన్ గార్సియాపై, కేటీ బౌల్టర్ (గ్రేట్ బ్రిటన్) 6-7 (4-7), 6-1, 6-1 తేడాతో కరోల్ మోనెట్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు. పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ 6-3, 6-4, 6-2తో ఇటలీ ప్లేయర్ జెపెరిపై విజయం సాధించాడు. 1 గంట 56 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అల్కరాస్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాస్ ఈ మ్యాచ్ లో 31 విన్నర్స్, 3 ఏస్‌లు కొట్టి, 23 అనవసర లోపాలు మాత్రమే చేశాడు.



# అమ్మాయితో అలా అడ్డంగా దొరికిపోయాడు





**పంజాబ్:** ఈ అర్ష్‌దీప్ సింగ్ ఓ అమ్మాయితో సోషల్ మీడియాలో చాట్ చేసిన వీడియో స్క్రీన్ షాట్ వీడియో వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో లీక్ సదరు యువతే బట్టబయలు చేసినట్లు తెలుస్తోంది. ఈ చాట్‌లో ఎలాంటి అసభ్యకరమైన మెసేజులు లేవు. కేవలం ఏం చేస్తున్నావ్? మీ ఇల్లు ఎక్కడ? వంటి ప్రశ్నలు మాత్రమే అర్ష్‌దీప్ సింగ్ సదరు యువతిని అడిగాడు. దానికి ఆ అమ్మాయి సమాధానం చెప్పింది. అలాగే ఆ అమ్మాయి ఫోటో సూపర్ అంటూ అర్ష్‌దీప్ సింగ్ కూడా సింబల్ పెట్టాడు. ఈ చాట్‌కు సంబంధించి వీడియో నెట్టింటా వైరల్ అవుతోంది. అయితే, దీనిపై క్రికెటర్ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు.అయితే, సదరు యువతే ఈ చాట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో పెట్టింది. ఇలా టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చాట్ చేసి మరీ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. ఇందులో కేవలం అర్ష్‌దీప్ సింగ్ ఆ అమ్మాయితో మాట్లాడటానికి మాత్రమే ప్రయత్నించాడు. సదరు యువతి ఆ చాట్ స్క్రీన్ షాట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసేసింది. ఈ వైరల్ వీడియోపై సోషల్ మీడియాలో భిన్న స్పందనలు వస్తున్నాయి. కొంత మంది అర్ష్‌దీప్ సింగ్‌ను విమర్శిస్తుండగా.. మరికొంతమంది అనవసరమైన ఈ విషయాలపై ఎందుకు దృష్టి అని వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాదు ఆ అమ్మాయి సోషల్ మీడియా వేదికగా అర్ష్‌దీప్ సింగ్‌తో చాట్ చేసిన స్క్రీన్ షాట్‌లను వీడియోను ఎందుకు షేర్ చేయాలి అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. అయితే ఈ వీడియో లిక్‌పై అర్ష్‌దీప్ సింగ్ ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన కూడా ఆయనకు సంబంధించిన ప్రతినిధులు కూడా చేయలేదు. ఈ సీజన్లో అర్ష్‌దీప్ సింగ్ 12 మ్యాచుల్లో.. 11 ఇన్నింగ్స్ ఆడి.. 16 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లతో పాటు బంతి కూడా అద్భుతంగా రాణిస్తాడు అర్ష్‌దీప్ సింగ్. పంజాబ్ కింగ్స్ తరఫున ప్రస్తుతం ఆడుతున్నాడు. అయితే ఈ చాట్ లీక్ అవ్వడంతో అర్ష్‌దీప్ సింగ్ తాజాగా ట్రెండింగ్‌లో నిలిచారు. ప్రస్తుతం ఈ వీడియో ఇన్‌స్టాగ్రామ్ వేదికతో పాటు స్నాప్ చాట్ లో కూడా వైరల్ అవుతుంది. పంజాబ్ కింగ్స్ జట్టులో ఎంతో కీలకంగా ఉన్నాడు అర్ష్‌దీప్ సింగ్.

# క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్

## క్రికెట్ చరిత్రలోనే రికార్డు నమోదు

**ఇంగ్లాండ్:** క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్ నమోదైంది. ఓ జట్టు కేవలం 2 పరుగులకే కుప్పకూలిపోయింది. దీంతో క్రికెట్ హిస్టరీలో ఇదే అత్యల్ప స్కోర్‌గా రికార్డ్ నమోదైంది. అంతేకాకుండా ప్రత్యర్థి జట్టు భారీ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన స్కోర్ కార్డ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంగ్లాండ్ కౌంటీ లీగ్‌లో భాగంగా నార్త్ లండన్-రిచ్మండ్ జట్ల మధ్య ఆదివారం మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే ఈ అరుదైన ఫీట్ నమోదైంది టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ టీమ్ 45 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 426 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇక 427 పరుగుల భారీ ఛేదనలో రిచ్మండ్ 5.4 ఓవర్లలో కేవలం 2 పరుగులే చేసి ఆలౌటైంది. ఈ జట్టులో ఏకంగా 8 మంది బ్యాటర్లు పరుగుల ఖాతా తెరవకుండానే వరుసగా ఔటై పెవిలియన్ బాట పట్టారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యల్ప స్కోర్ ఇదే. 1810లో 6 పరుగులు ఉండగా, తాజా మ్యాచ్‌తో రిచ్మండ్ ఈ చెత్త రికార్డ్ మూటగట్టుకుంది. దీంతో ఇది క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్‌గా చరిత్రకెక్కింది.




# ఐపీఎల్ ఫైనల్‌కు భారత త్రివిధ దళాలు


**అహ్మదాబాద్:** ఐపీఎల్ ముగింపు దశకు చేరుకుంది. జూన్ 3న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ ఫైనల్‌ను కాస్త ప్రత్యేకంగా మార్చేందుకు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతం చేసిన భారత సాయుధ దళాలను ఫైనల్ మ్యాచ్‌కు ఆహ్వానించింది. ఈ సందర్భంగా వారిని సత్కరించాలని బోర్డు నిర్ణయించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.'ఆపరేషన్ సిందూర్‌ను మన సాయుధ దళాలు విజయవంతం చేశాయి. ఆ సమయంలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన శౌర్య, పరాక్రమాలు అద్భుతం. దేశ రక్షణ కోసం వారి నిస్వార్థ సేవ దేశానికే స్ఫూర్తిదాయకం. అందుకే ఐపీఎల్ క్లోజింగ్ సెలబ్రేషన్స్ మన సాయుధ దళాలకు గౌరవార్థం అంకితం ఇవ్వాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, మిలిటరీ టాప్ ర్యాంక్ అధికారులు, పలువురు జవాన్లను ముగింపు వేడుకకు ఆహ్వానించాం. క్రికెట్ అంటే చాలా మందికి ఇష్టం. కానీ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత కంటే ఏదీ ఎక్కువ కాదు' అని సైకియా వెల్లడించారు. ఫైనల్ వేదిక అహ్మదాబాద్ స్టేడియంలో జరగనున్న ముగింపు వేడుకల్లో ప్రముఖ గాయకుల ప్రదర్శనలతో పాటు మిలిటరీ బ్యాండ్స్‌తో పరేడ్ కూడా ఉండే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది.



ఆర్మీతోపాటు క్రికెట్ మాజీలు, బీసీసీఐ ప్రముఖులు కూడా ఈ ఫైనల్‌కు హాజరు అయ్యే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో భద్రత కూడా మరింత పటిష్ఠంగా ఉండనుంది.కాగా, ఇవాళ్టితో లీగ్ మ్యాచ్‌లు పూర్తి కానున్నాయి. ఇక మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్, జూన్ 01న క్వాలిఫయర్ 2, జూన్ 03న ఫైనల్ జరగనున్నాయి. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ ప్లేఆఫ్స్‌లో ఆడనున్నాయి.

## సమంత రూట్ లో కాజల్..?

సౌత్ లో టాప్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన కాజల్ అగర్వాల్ పెళ్లికి ముందు దాకా సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా వరుస ఛాన్స్ లు అయితే వచ్చాయి. వాటిని చేస్తూ అమ్మడు కెరీర్ కొనసాగించింది. ఐతే ఎప్పుడైతే కాజల్ కి పెళ్లైందో అప్పటి నుంచి పెద్దగా అవకాశాలు రాలేదు. పెళ్లి తర్వాత చేసిన ఆచార్యలో కూడా ఆమె రోల్ తీసే సరికి ఇంకాస్త ఇబ్బంది అయ్యింది. అఫ్కోర్స్ ఆచార్యలో ఆమె ఉన్నా ఫలితం పెద్దగా తేడా ఉ ఒడేది కాదు. ఐతే ఈమధ్య సత్యభామ అంటూ ఒక ఫిమేల్ సెంట్రిక్ సినిమాతో వచ్చింది కాజల్. ఆ సినిమా తో తనలోని డిఫరెంట్ యాంగిల్ ని ప్రజెంట్ చేయాలని అనుకుంది. ఐతే ఆ సినిమా మాత్రం అనుకున్నంత సక్సెస్ అవ్వలేదు. సత్యభామ హిట్ పడితే అదే పంథాలో కాజల్ మరికొన్ని ప్రయత్నాలు చేసేది కానీ అలా చేయడం కుదరలేదు. ఇక రెండేళ్ల క్రితం భగవ్వంత్ కేసరి సినిమాలో నటించింది కాజల్ ఆ సినిమాలో ఏదో ఉంది అంటే ఉంది అన్నట్టే ఆమె కనిపించింది. ప్రస్తుతం కాజల్ కెరీర్ సందిగ్ధంలో ఉంది. ఎలాగు పెళ్లైంది కాబట్టి రిలాక్స్ అయిపోవచ్చు. కానీ కాజల్ లేదు నేను వెనక్కి తగ్గేది లేదన్నట్టుగా దూకుడు చూపిస్తుంది. ఈ క్రమంలో కాజల్ మరో స్టార్ హీరోయిన్ సమంతని ఫాలో అవ్వాలని చూస్తుంది. సమంత స్టోరీ సెలక్షన్ బాగుంటుంది. పెళ్లి ఆ తర్వాత డైవర్స్ ఇవన్నీ ఆమె పర్సనల్ కెరీర్ ని ఎఫెక్ట్ చేసినా ప్రొఫెషనల్ గా మాత్రం సమంత క్రేజ్ తగ్గలేదు. ఇంకా చెప్పాలంటే బాలీవుడ్ సీరీస్ లతో సమంత రేంజ్ మరింత పెరిగింది.





## రఫ్ఫాడిస్తున్న రాయ్ లక్ష్మీ

రాయ్ లక్ష్మీ అలియాస్ రత్తాలు ప్రస్తుతానికి సోషల్ మీడియా ప్రమోషన్స్ తో సరిపెట్టుకుంటోంది. గత కొంతకాలంగా రాయ్ లక్ష్మీ షేర్ చేస్తున్న ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా మరోసారి రత్తాలు ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. లక్ష్మీ రాయ్ బ్లూ అండ్ బ్లూ లుక్ ఇంటర్నెట్ లో చర్చగా మారింది. ఈ బ్యూటీ అందాల ఆరబోతకు ఎంతమాత్రం వెనకాడదు. చుట్టూ కొండలు, మధ్యలో స్విమ్మింగ్ పూల్, అక్కడ రాయ్ లక్ష్మీ ఫోజులు... ఇది చూడగానే రత్తాలు తగ్గేట్టే లేదు! అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మెగాస్టార్ ఖైదీ నంబర్ 150 లో రత్తాలు పాట చాలా పాపులరైంది. కానీ ఇటీవల లక్ష్మీరాయ్ కి సరైన అవకాశాల్లేవ్. కొన్ని సినిమాల్లో నటిస్తోంది. కానీ వాటికి సంబంధించిన అప్ డేట్లు ఏవీ రాలేదు. బాలీవుడ్ లో %-%ఆఫీసర్ అర్జున్ సింగ్- ఐపీఎస్ బ్యాచ్ 2000%-% అనే చిత్రంలో ఐటెమ్ నంబర్ లో ఆడిపాడింది. అలాగే ఝాన్సీ- సింగ్రెల్లా- ఆనంద భైరవి అనే చిత్రాలు సెట్స్ పై ఉన్నాయని ప్రచారం సాగింది. కానీ వీటిలో ఏది రిలీజవుతోంది .. ఏ మూవీ మధ్యలో ఆగిపోయింది? అనే దానిపై ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతానికి రాయ్ లక్ష్మీ తనదైన శైలిలో ఆస్వాధనల్లో మునిగి తేల్తోంది.



# కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ

## అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు

మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు- చిత్రబృందం తాజాగా వెల్లడించింది. దీనికి సంబంధించి ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటు-వంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు- కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీ-వల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆయన స్క్రీన్-టైమ్ సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా, మోహన్ బాబు, ప్రభాస్ మధ్య వచ్చే సన్నివేశాలు అత్యద్భుతంగా ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఈ నేపథ్యంలో హార్డ్ డిస్క్ మాయం కావడంతో చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళనలో ఉంది. హార్డ్ డిస్క్ బ్యాకప్ పెట్టు-కున్న కూడా.. ఎవరైనా ఆన్‌లైన్‌లో లీక్ చేస్తే.. ఎలా అని చిత్రబృందం ఆందోళన పడుతుంది.

## జాన్వీ కోలీవుడ్ డెబ్యూ ఆ హీరోతోనా?

జాన్వీ కపూర్ కోలీవుడ్ డెబ్యూ ప్రయత్నాలు మొదలు పెట్టిందా? చెల్లెలు ఖుషీ కపూర్ కంటే ముందుగానే అక్క లాంచ్ అవుతుందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. ప్రస్తుతం జాన్వీ బాలీవుడ్...టాలీవుడ్ కెరీర్ దేదీ ప్యమా నాంగా సాగిపోతుంది. రెండు భాషల్లోనూ బిజీ నాయికగా కొనసాగుతుంది. %-%దేవర%-% చిత్రంతో పాన్ ఇండియాలోనూ పరిచయమైంది. ప్రస్తుతం రామ్ చరణ్ కి జోడీగా పెద్దిలో నటిస్తుంది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో జాన్వీ పెర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి నెలకొంది. జాన్వీ నేడు ఇంత బిజీ అయిందంటే అందుకు కారణం డాడ్ బోనీకపూర్ ప్లానింగ్. తండ్రి సూచనలు.. సలహాలు పాటిస్తూనే ఈ దశకే చేరుకుంది. అయితే కోలీవుడ్ లో మాత్రం ఇంకా లాంచ్ అవ్వలేదు. తొలుత అక్కడే లాంచ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో రెండవ కుమార్తె నైనా తమిళ్ లో లాంచ్ చేసి...టాలీవుడ్ తో బ్యాలెన్స్ చేయాలని బోణీ కపూర్ భావించారు. కానీ అంతకంటే ముందే జాన్వీ లాంచ్ అయ్యేలా కనిపిస్తోంది. ఇటీవలే బోణీ కపూర్ చెన్నైలో ధనుష్ తో భేటీ అయినట్లు సమాచారం. దీనిలో భాగంగా జాన్వీ కపూర్ డెబ్యూ విషయంలో ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. అదే నిజమైతే ధనుష్ 57వ చిత్రంతోనే జాన్వీ లాంచ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ చిత్రాన్ని ధనుష్ స్వీయా దర్శకత్వంలో ప్లాన్ చేస్తున్నాడు. ప్రస్తుతం ధనుష్ %-%ఇడ్లీకడై%-% చిత్రీకరణ పూర్తి చేసి రిలీజ్ పనుల్లో ఉన్నాడు. ఈ చిత్రాన్ని ఆయనే స్వీయా దర్శకత్వంలో నిర్మిస్తున్నాడు. బాలీవుడ్ లో %-%తేరే ఇష్క్ మే%-%లో నటిస్తున్నాడు. ఈ రెండు చిత్రాల అనంతరం ధనుష్ 56వ చిత్రం మారిసెల్వరాజ్ దర్శకత్వంలో రూపొందుతుంది. అనంతరం 57వ చిత్రం పనుల్లో ధనుష్ బిజీ అవుతాడు.





# పుష్ప పాత్రను మిస్ చేసుకున్నా

**నారా రోహిత్**

నారా రోహిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామమూర్తి నాయుడు కుమారుడైన రోహిత్ సినిమాల మీద ఆసక్తితో ఎప్పుడో బాణం అనే సినిమాతో హీరోగా లాంచ్ అయ్యాడు. ఆ తర్వాత చేసిన సోలో ఇలాంటి సినిమా ఆయనకు మంచి హిట్ వచ్చింది. ఆ తర్వాత చేస్తున్న సినిమాలన్నీ వైవిధ్యంగా ఉన్నా ఎందుకో హిట్స్ అందుకోలేకపోయాడు. అయితే ఆయన తాజాగా భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో ఆయన మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. మే 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా అనేక విషయాలు పంచుకున్న ఆయన తాను పుష్ప లాంటి సినిమాను మిస్ చేసుకున్నట్లు- వెల్లడించాడు. తనను పుష్ప సినిమాలోని ఫహద్ ఫాజిల్ క్యారెక్టర్ కోసం ముందు అడిగారని, అయితే మాటలు జరుగుతున్న సమయంలోనే ఆ సినిమాను పాన్ ఇండియా సినిమాగా చేయాలని భావించి ఆ సమయంలో ఫహద్ ఫాజిల్‌ను సంప్రదించారని చెప్పుకొచ్చాడు. ఇక భైరవం సినిమా బాగా కుదిరిందని, తమిళంలో శశి కుమార్ చేసిన పాత్ర తాను ఇక్కడ పోషించానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా భైరవం హిట్ అవుతుందని నమ్మకం ఆయన వ్యక్తం చేశాడు. అలాగే తాను సుందరకాండ అనే సినిమాతో మరో నెల రోజుల్లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- వెల్లడించాడు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463